14.04.2022
అమరావతి

వైఎస్సార్‌, కర్నూలు జిల్లాల్లో సీఎం శ్రీ వైఎస్‌ జగన్‌ పర్యటన

రేపు రాత్రి ఒంటిమిట్ట శ్రీ సీతారాముల వారి దర్శనం, పట్టు వస్త్రాల సమర్పణ, కళ్యాణోత్సవానికి హాజరు

16న కడప, కర్నూలు జిల్లాల్లో పలు వివాహ వేడుకల్లో వధూవరులకు ఆశీర్వాదం

ముఖ్యమంత్రి శ్రీ వైఎస్‌ జగన్‌ ఈ నెల 15, 16 తేదీల్లో వైఎస్సార్‌, కర్నూలు జిల్లాల్లో పర్యటించనున్నారు. 15వ తేదీ సాయంత్రం గన్నవరం నుంచి బయలుదేరి కడప ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఒంటిమిట్ట వెళ్ళి శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి హాజరవుతారు, పట్టువస్త్రాలను సమర్పించి కళ్యాణోత్సవాన్ని తిలకిస్తారు. అనంతరం కడప చేరుకుంటారు.

16 వ తేదీ ఉదయం రెండు వివాహ వేడుకల్లో పాల్గొని, అక్కడి నుంచి కర్నూలు చేరుకుంటారు. అక్కడ ఓ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన అనంతరం తిరిగి తాడేపల్లి చేరుకుంటారు.